మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



మండల కేంద్రంలో రెండు వరుసల బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

# రెండు వరుసల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**ఖిల్లాగణపురం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బెస్తగిరి ఆంజనేయస్వామి దేవాలయం నుండి దొంతికుంట తాండవరకు ఏడు కిలోమీటర్ల రెండు వరసల బీటీ రోడ్డు పనులను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం నుండి దొంతికుంట తండ వరకు బీటీ రోడ్డు గుంతలమయంగా మారిందని టు వీలర్ తో పాటు బస్సులు కార్లు పోవడానికి ఇబ్బందిగా మారిందని ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ఫిర్యాదుతో ఏడు కిలోమీటర్ల 200 మీటర్లు రెండు వరసల బీటీ రోడ్డును రెన్యువల్ కోర్టు వేయడానికి 6 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేశామని పనులు వెంబడే ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటయ్య, వెంకటేశ్వరరావు ,వనపర్తి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు శ్యామ్ సుందర్ రెడ్డి ,రాములు నాయక్, కృష్ణయ్య ,ప్రకాష్ ,కెమెరాజు, దేవుజా నాయక్, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి ,పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల దినోత్సవాన్ని
# ఘనంగా నిర్వహించాలి

**అక్టోబర్ 1న వృద్ధులకు ప్రత్యేక చికిత్సలు అందించాలి**

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి ఆదేశం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** అక్టోబర్ 1న వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 1,2024 వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో వయోవృద్ధులకు ప్రత్యేకంగా చికిత్సలు అందించాలని,ప్రతి గురువారం ప్రత్యేకంగా వృద్ధులకు చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశించారు. అలాగే మతిమరుపు సమస్యలు ఉన్న వృద్ధులకు ఒక గుర్తింపు కార్డును వారికి కేటాయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతిమండలంలో మండలస్థాయి సీనియర్ సిటిజన్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డిఆర్‌డిఓ పిడి నరసింహులు, ఆర్డీఓ నవీన్, జిల్లా వైద్యా ధికారి పద్మ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా స్థాయి సీనియర్ సిటిజన్ కమిటి సభ్యులు నాగేంద్రస్వామి, జగపతిరావు, పవన్‌కుమార్, నరసింహులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

# భూత్పూర్‌లో స్వచ్ఛతా హీ సేవ..!!

**పాల్గొన్న మున్సిపల్ చైర్మన్,కమిషనర్ ఇతర అధికారులు**

**భూత్పూర్, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** స్వచ్ఛ సర్వేచన్‌లో భాగంగా ఈ నెల 17నుంచి వచ్చే నెల 2వ తేది గాంధీ జయంతి వరకు భూత్పూర్ పట్టణంలో సచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తొలిరోజు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండావిష్కరణ అనంతరం స్వచ్ఛత,పరిశుభ్రత పట్ల చైర్మన్,కమిసనర్ ఇతర అధికారులు ప్రతిజ్ఞ చేశారు.ఇందులో భాగంగానే బుధవారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,కమిషనర్ సురేందర్ రెడ్డి, మేనేజర్ శంకర్‌నాయక్,స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జీ శివప్రసాద్‌లు తమ పారిశుద్ధ్య సిబ్బంధితో కలిసి పట్టణంలో ఉన్న ఊరగుంట చెర్వు కట్టపై చెత్త చెదారా లను తొలగించారు.చెర్వులోని ప్లాస్టిక్ కవర్లు,వాడిన పూలహారాలను తొలగించారు.ఈ సందర్భంగా చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని పేర్కొన్నారు.




ఊరగుంట చెర్వు వద్ద ఏర్పాటు పట్టణ పార్కు వద్ద మున్సిపల్ చైర్మన్,కమిషనర్ మున్సిపల్ సిబ్బంది

# కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల జెఎసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి నాయకులు ఎ.నరసింహ, రాష్ట్ర నాయకుడు బి.నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జెఎసీ ఇచ్చిన పిలుపులో భాగంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వవద్దని ప్రభుత్వమే సంక్షేమ బోర్డు ద్వారా ఎప్పటిలాగానే సంక్షేమ పథకాలు అందించాలని కార్మికుల సెస్సు డబ్బులను కార్మికుల కొరకు ఖర్చు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ బోర్డు సంక్షేమ పథకాలు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడాన్ని ఆపాలని సెప్టెంబర్ 23న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి తాపీమేస్త్రీలు, వడ్రంగి, ఎలక్ట్రికల్ వర్కర్స్, పెయింటర్స్, సంట్రిం గ్ మేస్త్రీలు, నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రతినిధిగా వచ్చిన డిప్యూటీ తహసిల్దార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ తిలక్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు డి.నరసింహ, కొండన్న, చెన్నప్ప, రాయుడు, జోషి, బలరాం, రాయుడు, హనుమంతు, నాగమ్మ, నీలమ్మ, మల్లప్ప, సురేష్, రాజు, బలరాం, వెంకటప్ప, శేఖర్, రాము, మాణిక్యప్ప పాల్గొన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు

## నిబంధనలను ఉల్లంఘిస్తే గుర్తింపును
# రద్దు చేస్తాం:డిఇఓ గోవిందరాజులు

**ప్రైవేట్ పాఠశాలల్లో బోధించే ప్రతి ఉపాధ్యాయుడికి టెట్ తప్పనిసరిగా ఉండాలి**

**పాఠశాలలో తరగతుల వారిగా ఫీజుల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలి**

**బిజినపల్లి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను భౌతికంగా దండిస్తూ, మానసికంగా ఇబ్బందులను గురిచేస్తే పాఠశాలల గుర్తింపులను రద్దు చేస్తామని నాగర్‌కర్నూల్ డిఈఓ గోవిందరాజులు హెచ్చరించారు. మండల కేంద్రంలోని మేధాన్స్ ప్రైవేట్ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిపై పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, విద్యార్థిపై భౌతికంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచి, విద్యార్థి మానసిక క్షోభకు గురి చేసిన ఘటనపై పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యంపై డీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్‌ను విధుల నుండి తొలగించాలని సూచించారు. ప్రతి తరగతి గదిలోని విద్యార్థులతో డీఈఓ మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలు ఉపాధ్యాయుల బోధన, ఉపాధ్యాయులు, మీపై ఏమైనా భౌతికంగా దాడి చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆర్‌జెడికి నివేదించి పాఠశాలపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. విద్యహక్కు చట్టం ప్రకారం ఏ ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాల తరగతి గదిలో బెత్తం పట్టడానికి వీలులేదని, విద్యార్థులను భౌతికంగా దాడులు చేయకూడదని తెలిపారు. విద్యార్థులు ఫీజులు కట్టడం లేదని, పరీక్షల సమయంలో హాల్ టికెట్లను ఇవ్వకుండా మానసిక ఇబ్బందులకు గురి చేయకూడదని, ప్రతి మూడు మాసాలకు ఒకసారి ఫీజులు చెల్లించే వెసులుబాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. విద్యార్థుల సమస్యలు ఏమైనా ఉంటే అటువంటి విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలలకు పిలిచి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆయన కోరారు. ప్రైవేట్ పాఠశాలలో తరగతుల వారిగా ఫీజుల వివరాలను డిస్‌ప్లే చేయాలని సూచించారు. పాఠశాలలో బోధించే ప్రతి ఉపాధ్యాయుడికి తప్పనిసరిగా టెట్ ఉండాలని టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ (టెట్) లేకుంటే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధనకు అనర్హులని వారితో బోధనలు కొనసాగించరాదని ఆదేశించారు. ప్రతి ఉపాధ్యాయుడి ఎలిజిబిలిటీ టెస్ట్ ధృవవీకరణ పత్రాలను పాఠశాలలో అందుబాటులో సూచించారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో తప్పనిసరిగా యాజమాన్య బోర్డు, గవర్నింగ్ బాడీని నియమించుకోవాలన్నారు. ఈ బోర్డు సభ్యులు తప్పనిసరిగా నెలవారి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. అదేవిధంగా విధిగా – మిగతా4లో..

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే
# ఇంటికే..

- **కొల్లాపూర్ ప్రభుత్వాసుపత్రిలో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీ**
- **వైద్యుల గైర్హాజరుపై ఆగ్రహం**

**సమయపాలన పాటించాలని ఆదేశం**



గైర్హాజరైన వైద్యుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి

**కొల్లాపూర్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో సూపరింటెండెంట్, డాక్టర్లు డ్యూటీకి రాలేదని గుర్తించిన మంత్రిజూపల్లి వారి గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలే సీజనల్ వ్యాధులు పెరుగుతున్న క్రమంలో వైద్యుల గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసి వారి నుంచి వివరణ తీసుకో వాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి (డిఎంహెచ్‌ఓ) డా.స్వరాజ్యలక్ష్మిని మంత్రి ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుంటే, వైద్యులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడం ఏంటని ప్రశ్నిం చారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు పెషంట్లతో మంత్రి జూపల్లి మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లు, నర్సులు సరైన సమయానికి రావడం లేదని, తమపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని మంత్రికి వివరించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసే బాధ్యత మనపై ఉందని డాక్టర్లు, నర్సులతో అన్నారు. అనంతరం ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న పేషంట్లు వివిధ విభాగాలను తేలిగ్గా గుర్తించేలా సైన్‌బోర్డులు పెట్టాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. త్వరలో ఆసుపత్రి అభివృద్ధిపై కమిటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో వైద్యులు, నర్సులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి జూపల్లి

## ఓటరు జాబితాలో మార్పులు
# చేర్పులను సవరించాలి

**ఈనెల 21 వరకు పూర్తి చేయాలి**

**సమీక్షలో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల కొరకు ఓటరు జాబితాలో చేయాల్సిన మార్పులు, చేర్పులను ఈ నెల 21వ తేదీ లోపు అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్లుగా నమోదు చేయడం, ఓటరు జాబితాలో సవరణలు చేయడం వంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి సైతం రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పు, చేర్పులు జాబితాలో చనిపోయిన వారి పేర్లను, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పు, తప్పులను సరిదిద్దడం వంటివి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరెడ్డి, డిపిఓ పార్థసారథి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎండి ఇద్రిస్, బిజెపి నుండి రాజేందర్‌రెడ్డి, సిపిఐ నుండి బాలకిషన్, సిపిఎం నుండి రాజ్ కుమార్, టిడిపి నుండి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ ఫెయిర్‌లో
# తిప్పడం పల్లి విద్యార్థి

**ఆత్మకూరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** ఆత్మకూర్ మండలంలోని తిప్పడంపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి నిఖిల్ కుమార్ బుధవారం రోజు దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని స్మార్ట్ బ్యాండేజ్ అంశంపై ప్రసంగించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినికి ఉపాధ్యాయులు అరవింద్ నేతృత్వం వహించి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి తరపున ఇవ్వడం పట్ల గ్రామంలోని పలువురు ప్రముఖులు విద్యార్థిని గైడ్ అరవింద్‌ని ప్రత్యేకంగా అభినందించారు. ఢిల్లీలో జరిగిన జాతీయ సైన్స్ ఫెయిర్‌లో స్మార్ట్ బ్యాండేజ్ అంశంపై ప్రసంగిస్తూ దీర్ఘకాలిక రోగాలకు స్మార్ట్ బ్యాండేజ్ ఏవిధంగా ఉపయోగపడుతుందో అనే అంశంపై ప్రసంగించడం పట్ల తిప్పంపల్లి గ్రామ వాస్తవ్యులే కాక ఆత్మకూరు మండల ప్రజల సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజుల పాటు కొనసాగుతున్న జాతీయ సైన్స్ ఫెయిర్‌లో గ్రామస్థాయి విద్యార్థి పాల్గొని పట్ల పలువురు విద్యాభిమానులువిద్యార్థిని విద్యార్థుల పలువురు విద్యాభిమానులు విద్యార్థిని తల్లిదండ్రుల సైతం ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.



నిఖిల్

## బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో
# లక్ష్యాలు సాధించాలి : జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అన్ని రంగాలలో రుణాలను లక్ష్యం మేరకు అందించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు డిసిసి/ డిఎల్‌ఆర్సి జిల్లాస్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల పంట రుణాలు మాఫీ అయిన వారికి త్వరితగతిన కొత్త పంట రుణాలు మంజూరు చేయాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు పంట అనుబంధ రుణాలు, ఉపాధి యూనిట్ల స్థాపన్న, చిన్న, మధ్య తరహా, విద్యా, గృహ రుణాలతో పాటు ఇతర ప్రాధాన్యత రణాలను అర్హులైన పేద ప్రజలకు మంజూరు చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న యూసీ లను వెంటనే క్లియర్ల చేసి యస్సి విద్యార్థులకు కొత్త రుణాలు అందించాలన్నారు. ఇచ్చిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలకు వ్యవసాయ మౌలిక సదుపాయాల క్రింద రుణాలు మంజూరు చేయాలని సూచించారు. చేనేత రంగానికి కూడా రుణాలు అందించే దిశగా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని సూచించారు. పంట రుణమాఫీ కోసం వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో వారికి సహకరించాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించే దిశగా గ్రామాలలో ఫైనానిర్షయల్ లిటరసీ క్యాంపులు నిర్వహించి బ్యాంకు రుణాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాధాన్యత రంగానికి బ్యాంకర్లు జూన్ మాసంతానికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా 16.82 శాతం రుణాలు అందించగా, ప్రాధాన్యేతర రంగానికి 30 శాతం రుణాలను అందించినట్లు ఆయన తెలిపారు. అన్ని రంగాలకు బ్యాంకర్లు విరవిగా రుణాలు అందించాలని సూచించారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లాలోని 100 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిఎస్‌సి (కామన్ సర్వీస్ సెంటర్లు) ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్ – మిగతా4లో..



అధికారులతో సమావేశమై, మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

## ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత
# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



ఆసుపత్రిలో వార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

**బాలానగర్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఉన్నత పాఠశాల, తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీ చేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ చేసి అన్ని వార్డులను, ఓపిని పరిశీలించారు. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది హాజరును ఆమె పరిశీలించారు. ఓపి ఎలా ఉందని, ఆసుపత్రి ద్వారా సేవలు ఎలా అందిస్తున్నారని, మెడికల్ ఆఫీసర్ డా. సుష్మితను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. 10వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు బోధిస్తుండగా, పాఠశాలకు ఎక్కడినుండి వస్తున్నారని, భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. అక్షయపాత్ర – మిగతా4లో..

ఏకాదశ దినకర్మ



శ్రీమతి చర్లకోల శ్వేత గారు

మరణం: 09-09-2024, జడ్చర్ల

కరిగే కాలంలో తరగని జ్ఞాపకం నీవు.. కదిలే ఆలోచనలో చెరగని స్మృతి నీవు.. మంచి తనానికి మారుపేరుగా అందరి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించి అర్ధాంతరంగా అనంతలోకాల్లోకి వెళ్లిన నీ ఆత్మకు శాంతి చేకురాలని కోరుతూ... శోకతప్త హృదయాలతో..

భర్త: డా॥ సి.లక్ష్మారెడ్డి గారు మాజీ మంత్రివర్యులు

అత్తమ్మ: సి.లక్ష్మమ్మ

కుమారుడు-కోడలు: సి.స్వరన్-సి.రోష్ని

కూతురు-అల్లుడు : పి.స్ఫూర్తి-పి.సుజిత్‌రెడ్డి

మనుమరాళ్లు: స్తోత్ర, స్థైర్య

కార్యస్థలం : తేది: 19-09-2024 గురువారం నాడు గ్రా॥ ఆవంచ, తిమ్మాజిపేట (మం॥), నాగర్‌కర్నూల్ జిల్లా నందు జరుగును కావున బంధుమిత్రులు విచ్చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి.

## విహెచ్‌పి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

**మక్తల్ టౌన్,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** మక్తల్ విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నిమజ్జన ఉత్సవాలలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నుండి అందరం మట్టి విగ్రహాలను పెట్టుకుందాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని అన్నారు. దానికి కావాల్సిన ఏర్పాట్లను గురించి చర్చించేందుకు త్వరలోనే అందరినీ ఒకతాటిపైకి తీసుకువచ్చి వచ్చే సంవత్సరం మట్టి వినాయకులను తయారు చేసేవిధంగా చొరవ తీసుకుంటానని అన్నారు. అదేవిధంగా నిమజ్జన ఉత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చూడాలని ఉన్నత అధికారులను కోరారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, మక్తల్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశిరెడ్డి, పట్టణ ఎపోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్, ఎస్సైలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## ఉప్పునుంతల తహసీల్దార్‌గా ప్రమీల

**ఉప్పునుంతల,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ఉప్పునుంతల తహసిల్దార్‌గా ప్రమీల బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన తహసిల్దార్ సునిత చారగొండకు బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో చారగొండలో పని చేసిన ప్రమీల బదిలీపై వచ్చారు. బదిలీపై ఉప్పునుంతల తహసిల్దార్‌గా ప్రమీల బాధ్యతలు స్వీకరించడంతో రెవెన్యూ సిబ్బందితో పాటు బూత్ లెవల్ అధికారులు, పలువురు తహసిల్దార్‌కు స్వాగతం పలుకుతూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



ప్రమీల

**ఉప తహసీసిల్దార్‌గా కేశవ్...** ఉప్పునుంతల ఉప తహసిల్దార్‌గా కేశవ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఉప తహసిల్దార్ సరస్వతి పదోన్నతిపై వెళ్లడంతో ఆమె స్థానంలో అచ్చంపేట ఆర్‌డిఓకార్యాలయంలో ఎటగా పనిచేసిన కేశవ్ ఉప్పునుంతల ఉపతహసిల్దార్‌గా బుధవారం రెవెన్యూ కార్యాలయం సిబ్బంది ఉప తహసిల్దార్‌ను సాదరంగా ఆహ్వానించారు.

## రెండు బైకులు ఢీ నలుగురికి తీవ్ర గాయాలు

### ముగ్గురి పరిస్థితి విషమం

**అమరచింత సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొని నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయని అలాగే ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ తరలించామని ఎస్సై బండారి రమేష్ తెలిపారు. చిన్న చింతకుంట మండలం ఉంద్యాల గ్రామానికి చెందిన లింగం శివకుమార్, నరసింహ శెట్టి మంగళవారం రాత్రి వినాయక పూజా సామాగ్రి కోసం అమరచింత పట్టణంలోని కిరాణా షాపులో కొనుగోలు కోసం వెళుతుండగా అమరచింత నుండి అసిఫ్,కాజా బైకుపై వెళుతుండగా పామ్‌రెడ్డి పల్లె శివారులోని రెండు బైకులు ఢీకొని నరసింహ శెట్టి, అసిఫ్,కాజలను పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ తరలించామని ఎస్సై బండారి రమేష్ తెలిపారు. అలాగే లింగం శికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

## పెండింగ్ డిఎలను ప్రకటించాలి : తపస్

**మూసాపేట,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిఎలను, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదులో భాగంగా బుధవారం మూసాపేట మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సభ్యత్వం చేయించడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి బాబునాయుడు, మండల అధ్యక్షుడు రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వెంబడే డిఎలు ప్రకటిస్తామని 6నెలల్లో పిఆర్‌సి ప్రకటిస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా కనీసం డిఎలు కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. 317 జిఒ సమస్యలు పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు లక్ష్మినారాయణ, గంగవీరన్న, ఉపాధ్యాయులు రాఘవేందర్, నర్సింహారెడ్డి, ఆనంద్, గీత, సుగుణ, శశికళ, రాజు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో సభ్యత్వం చేయిస్తున్న దృశ్యం

## అమృత్‌గౌడ్ జ్ఞాపకార్థంగా అన్నప్రసాదం పంపిణీ

**మక్తల్ టౌన్,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** గతనెల 18న తమిళనాడు రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మక్తల్ పట్టణానికి చెందిన అమృత్‌గౌడ్ జ్ఞాపకార్థంగా బుధవారం మక్తల్ పట్టణంలో జరిగిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో కింగ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు రాఘవేంద్ర కాలనీలోని వారి తల్లిదండ్రులైన మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కి నరసింహగౌడ్, వారి తల్లి, మాజీ వార్డు సభ్యురాలు పి. ధనలక్ష్మిల చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో కింగ్‌యూత్ నాయకులు రాహుల్, సాయికృష్ణ,శ్రీకాంత్‌గౌడ్, సందీప్,అజయ్,పృథ్వి,అజయ్,మహేష్, సంతోష్, టిఆర్ఎస్ నాయకులు చిన్న హనుమంతు, శంకర్, జుట్ల శంకర్, సతీష్‌గౌడ్, చెన్నయ్యగౌడ్, కాలనీ మహిళలు బాలకృష్ణమ్మ,అపర్ణ,గోవిందమ్మ, అపర్ణ, గోవిందమ్మ, అరుణ, మన్నెమ్మ, సుజాత పాల్గొన్నారు.



అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న దృశ్యం

## అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అవినీతి అధికారిపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధరణి సమస్యలు పరిష్కారం కావాలంటే కలెక్టర్ కార్యాలయంలో ఒక రెవెన్యూ ఉన్నతాధికారికి ముడుపులు ముడుతున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే అక్రమాలకు, అవినీతికి పాల్పడితే పేద ప్రజలకు ఎలా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. అధికారి తీరు మారకుంటే తగిన ఆధారాలు బయట పెడతానని హెచ్చరించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ పై విషయంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ పేట అసెంబ్లీ అధ్యక్షులు హన్మంతు, సోషల్ మీడియా ఇంఛార్జి అశోక్, తిరుమలేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

## జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సిఐటియు నాయకుల వినతి : కొండన్న

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలోని ఆసుపత్రులలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్‌వైజర్ కార్మికులకు అర్థ సంవత్సరానికి ఒకసారి వేతనాలు ఇస్తే ఎట్లా బతుకుతారని, ఇచ్చే అరకొర జీతాలు కూడా ఆరు మాసాలకు ఒకసారి ఇస్తారా అని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కొండన్న ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒకరోజు సమ్మె నోటీసును అందించారు. ఇప్పటికైనా కార్మికుల బకాయి వేతనాలు చెల్లించి డా.బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ కాంట్రాక్టు కార్మిక చట్టాలను అమలు చేయాలని లేనిఎడల కార్మికుల నిరవధిక సమ్మెబాట పడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వెంకటేష్, సంతోష్, మహేశ్వరి, కవిత, అనిత, లక్ష్మి, కవిత, వెంకటయ్య, ప్రకాష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



# మన్యంకొండలో వైభవంగా కళ్యాణమహోత్సవం

- సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం
- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు
- భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు

**దేవరకద్ర,సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం స్వామి వారి కళ్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణమహోత్సవాని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మద్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తుల హరినామశ్చరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది.అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.



కళ్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు..** మన్యంకొండలో కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : పిడిఎస్‌యు నేతల వెల్లడి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గల శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పరిష్కరించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ప్రణయ్ తదితరులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు చేపట్టకకపోగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో 1851 పాఠశాలలు మూతపడడం విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికల ఉన్నత పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం చేత విద్యార్థినిలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బుధవారం రోజు విద్యారంగ సమస్యలు పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను పిడిఎఫ్ బృందం సందర్శించింది పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయకపోవడం మంచినీటి సమస్య తీవ్రంగా ఉండడం పట్ల ఆయన ఆవేదన వెలిబుచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వం అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి చార్జీలు ఎంత మాత్రం సరిపోవడంలేదని నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పిడిఎస యూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి మన ఊరు మనబడిలో భాగంగా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని తక్షణమే నిర్మాణాలు పూర్తిచేసి అదనపు తరగతి గదులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ నాయకులు శరత్,చింటూ తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.



ఆత్మకూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న పిడిఎస్‌యు బృందం

# పాత పనులకే ప్రారంభోత్సవాలా..

**ఖిల్లాగణపురం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పాత పనులకే ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఒక్క పనిని కూడా మంజురూ చేయించలేదని మండల మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, జెడ్పిటిసి సామ్యానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి బుధవారం శంకుస్థాపన చేసిన దొంతి కుంట తండా నుండి మండల కేంద్రం వరకు రెండు వరసల బీటీ రోడ్డు పనులు 2022 వ సంవత్సరం నవంబర్ మాసంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి 6 కోట్ల అరవై లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారని అప్పట్లోనే టెండర్లు పిలవగా భాను ప్రకాష్ కాంట్రాక్టర్ టెండర్ వేసి పనులు దక్కించుకున్నారని అప్పట్లో అగ్రిమెంట్ చేసుకోకపోవడం శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో పనులు ఆగిపోయాయని గతంలో మంజూరైన పనిని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని చేతనైతే గతంలో మంజూరైన పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేసుకుంటే బాగుంటుందని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మండలంలో ఒక్క పనిని కూడా సాంక్షన్ చేయించలేకపోయారని ఆయన దూషించారు. మాజీ మంత్రి మంజురూ చేయించిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పీనా నాయక్ , శ్రీను నాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

# ఎమ్మెల్యే గైక్వాడ్ పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**కొత్తకోట సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** ఏఐసీసీ నేత భారతదేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై వివాదాస్పంద వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్రకు చెందిన శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్,బిజెపి నేత తన్వీందర్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని కొత్తకోట పోలీస్ స్టేషన్ లో బుధవారం కొత్తకోట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు,బీమపల్లి యదవ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలోని విదర్భ జిల్లా బుల్దానా నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ఇటీవల మహారాష్ట్రలో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ నాలుక కోస్తే రూ.11 లక్షలు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. అదేవిధంగా బిజెపి నేత తన్వీందర్ సింగ్ రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తానని బహిరంగంగా మాట్లాడినందున ఈ ఇద్దరి రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందున వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ లక్ష్యంగా చేసుకొని అధికార కూటమి సభ్యులు హద్దులు దాటి అత్యంత అభ్యంతకర మాటలతో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ పైదాడి చేస్తామని బిజెపి నేతలు,శివసేన నేతలు హింసను ప్రోత్సహించేలా బహిరంగంగా బెదిరిస్తున్న ఈ విషయంపై ప్రధాని మంత్రి గాని స్పందించకపోవడం దేశ ఔన్నత్యం దిగజార్చే చర్యనని చట్టసభలో ఉండే సభ్యులు ఎలా ప్రవర్తించాలో ఆ నేతలకు సూచించండి అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్ జె బోయేజ్ ,పి కృష్ణారెడ్డి,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, సాయిరెడ్డి, మాసన్న,సురేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి ,బాలకొండయ్య యాదవ్,బీసీ సెల్ శ్రీనివాసులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీకాంత్,వల్గమాన్ శ్యామ్ ,ఎండి తయాబ్, లక్ష్మయ్య యాదవ్, బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# కంది, వరి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**మహ్మదాబాద్,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేశం మండల వ్యవసాయ అధికారి నరేందర్‌తో పాటు మహ్మదాబాద్ మండల పరిధిలో ముకర్లాబాద్‌లోని కంది, వరి పంటలలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం కంది పెరిగే దశలో ఆకుచుట్టు పురుగు ఆశిస్తుంది. ఆకులను, పూతను చుట్టగా చుట్టుకొని లోపల ఉండి గీరి తింటుంది. నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2.0 మి.లీ. క్వినాల్ ఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. కాయ తొలుచు పురుగు పూత, పిందె దశలో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ, ఒక కాయ నుండి మరో కాయకు ఆశిస్తుంది.

**పూత పెంకు పురుగు...** ఎర్రటి లేదా నారింజ రంగు మచ్చలు, గీతలున్న నల్లటి పూత పెంకు పురుగులు కందిని పూత దశలో ఆశించి, మొగ్గలను తినడం వలన కాతశాతం తగ్గిపోతుంది. పూత సమయంలో, మేఘావృతమైన వాతావరణ పరిస్థితులలో వస్తుంది.ఉదయం పూట పురుగులను ఏరి నాశనం చేయాలి.

**మారుకా మచ్చల పురుగు...** తల్లి రెక్కల పురుగు కోడిగుడ్డు ఆకారం గల పసుపు పచ్చని గుడ్లని పువ్వు మొగ్గలపై, లేత ఆకులపై, పిందెలపై పెడుతుంది. గుడ్ల నుండి వెలువడిన లార్వాలు ఆకులను, పువ్వులను, కాయలను కలిపి గూళ్ళుగా చేసి మొగ్గలను, పిందెలను, కాయలను తొలిచి తింటాయి. తొలిచిన కాయ రంధ్రము దగ్గర లార్వా విసర్జితములు కనిపిస్తాయి. పూత దశలో మేఘావృతమైనప్పుడు పొగమంచు ఆడపా దడపా చిరు జల్లులు కురిసినప్పుడు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ.+డైక్లోరోవాస్ 1.0 మి.లీ. లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా లేదా ఫ్లుబెండమైడ్ 39.35 యేస్.సి.0.2 మి.లలీ.లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 యేస్ సి. 0.3 మి.లీ కలిపి పిచికారి చేసుకుంటూ పంటలను కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఫక్రుద్దిన్, రైతులు అంజయ్య, నర్సింలు,మన్యం, అక్బరయ్య పాల్గొన్నారు.

# భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి : మున్సిపల్ ఛైర్మన్

**ఆత్మకూర్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకుంటేనే సుభిక్షంగా ఉండగలుగుతామని ఆత్మకూర్ మున్సిపల్ ఛైర్పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ వెల్లడించారు.వినాయక చవితిని పురస్కరించుకొని ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన 21 అడుగుల మహాగణపతి మండపం వద్ద బుధవారం రోజు అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతి మండపం వద్ద గడ్డమీద శ్రీనివాసులు, గాయత్రి ,కరుణాకర్ ,మంజుల తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల మంత్రం చరణాల మధ్య అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ పాల్గొనగా వైస్ ఛైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్లు రామకృష్ణ ,యాదమ్మ, అశ్విని,కుమార్ తదితరులతో పాటుగా కాలనీలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం



**కృష్ణ,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** కృష్ణ మండలంలోని గుడెబల్లూరు గ్రామంలో బుధవారం గణేష్ నిమజ్జనం నిర్వహించారు. ఎస్ఎస్ఎల్వి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎస్ఎస్ఎల్వీ యూత్ (బోయినిగేరి) వాసులు,గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.


## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**దేవరకద్ర,సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గుడిబండలో బుదవారం మృతురాలి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్‌రెడ్డి ఆర్థికసహాయం అంజేశారు.గ్రామానికి చెందిన గొల్ల రాములమ్మ మృతి చెందారు.ఈ విషయం తెలుసుకొన్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్‌రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసహాయాన్ని అంజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ యంపీపీ ఆర్థికసాయం

**దేవరకద్ర,సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం నాగారంలో బుదవారం మృతుడి కుటుంబానికి దేవరకద్ర మాజీ యంపీపీ కుర్వరమాశ్రీకాంత్‌యాదవ్ ఆర్థికసహాయం అంజేశారు.గ్రామానికి చెందిన బురాన్ అనే యువకుడు ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకొన్న మాజీ యంపీపీ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసహాయాన్ని అంజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడికి ఎమ్మెల్యే నివాళి



**దేవరకద్ర,సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బస్వాయపల్లిలో బుధవారం ఇటీవల మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే దేవరకద్రలోని గురుకుల పాఠశాలలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14మరియు17 గేమ్స్ పోటీలను కూడ ప్రారంభించారు.



ఆత్మకూరులోని బీసీ కాలనీలో గణేష్ మండపం వద్ద అన్న ప్రసాదం నిర్వహిస్తున్న దృశ్యం

## బిజెపి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**పెబ్బేరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత, ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారు పాకుల వెంకట్ రాములు యాదవ్ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన బ్లాక్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యేలు, శివసేన షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ దేశంలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఆదరణ చూడలేకనే బిజెపి దాని అనుబంధం పార్టీలు చిల్లర రాజకీయాలు చేస్తూ అణిచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు, వెంటనే రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ త్యాగాల పునాదితో ఏర్పాటున కాంగ్రెస్ పార్టీదేశం కోసం ప్రాణలర్పించిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీ పై చంపుతానంటూ బహిరంగంగా ప్రకటిస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రమే ప్రేక్షక పాత్ర వహిస్తుంది అని దీన్ని బట్టి చూస్తే దేశంలో శాంతి భద్రతలనూ గాలికి వదిలేసినట్టు ఉందని హేదావా చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేల పై అనర్హత వేటువేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు మాజీ సర్పంచ్‌సురేందర్‌గౌడ్, దయాకర్‌రెడ్డి, సత్యనారాయణ ,సహదేవుడు, సత్యనారాయణ, ఎస్సి సెల్ నాయకులుసర్వేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, వల్లపురెడ్డి, భాను ప్రకాష్‌రెడ్డి, గౌని యుగేందర్ రెడ్డి, నరేందర్, సత్యనారాయణ రెడ్డి, రంగన్న యాదవ్, వల్లపురెడ్డి రణధీర్‌రెడ్డి, భగవంతు, జనంపల్లి మాధవరెడ్డి, అల్వాల సాయి తేజగౌడ్, పాతపల్లి చంద్రశేఖర్, వినయ్, భరత్ కుమార్, ఆశన్న నాయుడు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి : ఎంపిడిఓ

**లింగాల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** పరిశుభ్రత పాటించి స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అవుసలికుంట పాఠశాలలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మానవహారం నిర్వహించి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో ఎపిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


స్వచ్ఛత ఈసేవ కార్యక్రమంపై విద్యార్థుల మానవహారం

## ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం

**పెబ్బేరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన పాఠశాల సముదాయము కార్యక్రమంలో నూతన జాతీయ విద్యా విధానం అనుగుణంగా బొమ్మలతో విద్యాబోధన అను అంశం పై రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు, వెదురు బొమ్మల బోధకుడు అయిన పారసాని మురళీ కృష్ణ, వెదురు వల్ల సమాజానికి జరిగే మేలు గురించి, పాఠశాలలో వెదురు బొమ్మలు, బోధన ఉపకరణాలు, ఆటలను ఏ విధానా ఏ విధంగా అనుసంధానం చేయవచ్చు, అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని ఉపాధ్యాయుల ముందు ప్రదర్శించి వారికి అవగాహన కల్పించారు. దాంతో పాటు అతని వెదురుతో చేసిన వివిధ రకాలైన ఆట వస్తువులు ఎద్దుల బండి, ఒడ ఊయల, బావి వాటిని ప్రదర్శన చేశారు, ప్రదర్శన ను ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. వారు నేర్చుకుంటామని తెలిపారు. తర్వాత ఉపాధ్యాయులందరికీ గిల్లిదండ అనే వెదురు గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలపై వారికి వెదురు బహుమమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ ఏవి రావు, గుమ్మడం కాంప్లెక్స్ హెచ్‌ఎం నరసింహారావు, ఉపాధ్యాయులు స్వామినాథ్, నరసింహనాయుడు, చిన్న రాములు, చిన్న కేశవులు ఆశాజ్యోతి ,నర్మదా, వెంకటయ్య, ఎంఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.


వెదురు బొమ్మలు చేతిలో పట్టుకొని చూపిస్తున్న ఉపాధ్యాయులు

## బిజెపి ఆధ్వర్యంలో సభ్యత్వల నమోదు

**గోపాల్‌పేట సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** గోపాల్‌పేట మండలం ఏదుట్ల గ్రామంలో మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతి రెడ్డి అధ్యక్షతన బుధవారం రోజు బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది, ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గిరి వెంకటేశ్వర్ రెడ్డి విచ్చేసి సభ్యత్వం గురించి దిశా నిర్దేశం చేశారు. బిజెపి సభ్యత్వం చేయడం వలన అనేక సంక్షేమ పథకాలు నేరుగా మీ సెల్ ఫోన్లలో వస్తాయని, అదేవిధంగా రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ యొక్క సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ నేరుగా మొబైల్ ద్వారా తెలియజేస్తారని వివరించారు. ప్రపంచంలోను నెంబర్ వన్ సభ్యత్వం కలిగి ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని ఈ సారి అంతకు రెట్టింపు చేయాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ సభ్యత్వం చేస్తున్నారని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుండి అరవై రెండువేలకు పైగా ఓట్లు వచ్చాయని తెలియజేశారు. ప్రజలు బిజెపివైపు ఉన్నారని నరేంద్ర మోడీ ని ఆదరి స్తున్నారు. కాబట్టి గోపాల్ పేట మండలంలో పెద్ద ఎత్తున సభ్యత్వం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదుట్లమాజీ సర్పంచ్ నారాయణ, గోపాల్‌పేట మండల మాజీ అధ్యక్షులురాకాసిఅరవింద్ రెడ్డి, నవీన్, మల్లయ్య పాల్గొని గ్రామంలో యువకులు మహిళలతో సభ్యత్వం చేయించడం జరిగిందని తెలిపారు.



## ఫోటోగ్రాఫర్‌కు యూనియన్ భరోసా

**వనపర్తి రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాత వార్త:** వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలో ప్రసాద్ ఫోటో స్టూడియో షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం అయ్యింది. స్టూడియో షార్ట్ సర్క్యూట్ వల్ల రెండు ప్రింటర్లు, ఒక కెమెరా, లామినేషన్ మిషన్, ఎల్‌ఈడి మానిటర్ పూర్తిగా కాలిపోయింది. వనపర్తి పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫీ అసోసియేషన్ స్పందించి వరప్రసాద్‌కి అండగా ఉంటామని ధైర్యాన్నిస్తూ యూనియన్ సభ్యులు ఎల్‌ఈడి మానిటర్ వరప్రసాద్‌కు అందించారు. ఈ షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైన స్టూడి యోని ప్రభుత్వం తరపున ఆదుకోవాలని పట్టణ అధ్యక్షుడు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బీద ఫోటోగ్రాఫర్లు ఆర్థికంగా ఎదగడం కోసం స్టూడియోలకు లక్ష రెండు లక్షల చొప్పున లోన్లు ఎలాంటి షరతులు లేకుండా ఇస్తూ వారిని ఆదుకుంటే తెలంగాణ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్లకు ఎంతో మేలు చేసినట్టు ఉంటుందని వనపర్తి పట్టణ అధ్యక్షులు రాము ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యాదగిరి, నిరంజన్, కోశాధికారులు బాలు, శ్రీనివాస్, మాజీ సెక్రటరీ చంద్రశేఖర్, సీనియర్ ఫోటోగ్రాఫర్ రఫీ, కుటుంబ భరోసా ఇంచార్జ్ సూరి ,సహాయ కార్యదర్శి నజీర్, ఈశ్వర్, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్యామ్లాల్, ఫోటోగ్రాఫర్స్ వి విచారి, రాజు, రమేష్, రవి, సాగర్, సుంకరి రాము, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.


ఫోటోగ్రాఫర్‌కు ఫోటోగ్రాఫ్ సామాగ్రి అందిస్తున్న ఫోటోగ్రాఫర్ యూనియన్

## క్రీడాకారులకు ప్రోత్సాహం

### మండల స్థాయి ఎస్‌జిఎఫ్‌కు రూ. 20 వేలు అందజేసిన కట్ట సంతోష్

**రాజాపూర్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలకు బుధవారం కట్ట సంతోష కుమార్ రూ.20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కట్ట సంతోష్‌కుమార్ మాట్లాడుతూ మన గ్రామంలో మండల స్థాయి ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్ నిర్వహించడం గర్వకారణంగా ఉందని విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించినప్పుడే మంచి భవిష్యత్ ఉంటుందని క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి ముందుకు వెళ్లాలని విద్యార్థి క్రీడలలో పాల్గొన్నప్పుడే మానసికంగా ధృఢంగా, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ టోర్నమెంట్‌కు కట్ట సంతోష్‌కుమార్‌తో పాటు ఐడియాల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చుక్క మల్లేష్ రూ. 5 వేలు, బిఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పుల్లారెడ్డి రూ. 5 వేలు అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సాయం అందజేసిన వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పది పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి

### ఇష్టంతో చదివితే ఉన్నత లక్ష్యానికి చేరుకుంటారు : జిల్లా విద్యాధికారి రవిందర్

**చిన్నచింతకుంట, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఇష్టంతో చదివితే ఉన్నత లక్ష్యాన్ని చేరుకుంటారని జిల్లా విద్యాధికారి రవిందర్ అన్నారు. బుధవారం లాల్‌కోట జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై జిహెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ బృందంతో సమీక్షించారు. పాఠశాల తరగతి గదులలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై విద్యార్థులను ఆయన ప్రశ్నించారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలకు డీఈఓ సంతృప్తి చెందారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు కనీసం 10 మంది 10/10 జిపిఎస్ సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన న్యూట్రి గార్డెన్‌లో మొక్కల పెంపుదలతో పాటు పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థులు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ అంశాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన న్యూట్రి గార్డెన్‌లో మొక్కలను నాటారు. జిల్లా విద్యాశాఖ సూచనలు అనుగుణంగా పాఠశాలలో న్యూట్రిగార్డెన్ ఏర్పాటు చేసిన జిహెచ్‌ఎం, ఫిజికల్‌డైరెక్టర్ రాఘవేందర్‌ను డిఇఓఅభినందించారు. గతంకంటే ప్రస్తుతం పాఠశాలలోవిద్యార్థులసంఖ్యను పెంచుతూ పాఠశాలలకు మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతున్న జిహెచ్‌ఎం మురళీకృష్ణ, ఉపాధ్యాయ బృందాన్ని డీఈఓ అభినం దించారు. డీఈఓ వెంట సిఆర్‌పి విజయ్‌సింహ తదితరులు ఉన్నారు.


విద్యార్థుల అభ్యసనపై అడిగి తెలుసుకుంటున్న డీఈఓ


న్యూట్రి గార్డెన్‌లో మొక్కకు నీళ్లు పోస్తున్న డీఈఓ

## నషా విముక్త్ భారత్ సమర్థవంతంగా నిర్వహించాలి

◆ అదనపు కలెక్టర్ నర్సింగ రావు

**గద్వాల సెప్టెంబర్18 ప్రభాతవార్త:** మాదకద్రవ్యాల నిర్మూలనకై నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నరసింగ రావు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నషాయుక్తి భారత్ అభియాన్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాల గురించి పాఠశాల, కళాశాలలో స్టూడెంట్స్ క్లబ్‌ను ఏర్పాటుచేసి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేయాలన్నారు. మాదకద్రవాయలకు అలవాటు ఆయిన విద్యార్థులను గుర్తించి చికిత్స అందించి పునరావాస కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించి వారిని వారి కుటుంబాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాన్య ప్రజలు కూడా భాగస్వామ్యం అయ్యేలా ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా తెలియజే యాలన్నారు. పాన్, గుట్కా వంటి షాపులు పాఠశాల, కళాశాల నుండి కనీసం 100 మీటర్ల దూరంలో నైనా ఉండాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యుఓ సుధారాణి, డిఎస్పి సత్య నారాయణ, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజు, విద్యాశాఖ ఎస్తేరురాణి, డిసిపిఓనరసింహ, సిడిపిఓలు సుజాత, వెంకటేశ్వరి, నాగరాణి, ఎన్‌ఎంబీఏ వాలంటీర్ కృష్ణయ్య, ఎన్జీవోస్ పాల్గొన్నారు.


అధికారులు, ఎన్‌జిఓలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

## కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలి

### తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** కార్మిక భవిష్య నిధి 1952 చట్ట ప్రకారం కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపులో తీవ్రమైన అలసత్వం నిర్లక్ష్యం ధోరణితో ప్రతి నెల సక్రమంగా చెల్లించని కంపెనీ యాజమాన్యాలకు, ఏజెన్సీల కాంట్రాక్టర్లకు ఫైన్‌గా విధించే జుర్మాన శాతం భారీగా తగ్గించి కార్మికుల సంక్షేమానికి గండి కొట్టే విధంగా యోచించే విధాన నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. బుధవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పి.సురేష్‌మాట్లాడుతూ....అనేక పోరాటాలు త్యాగాలు చేసి కార్మిక వర్గం సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్ర ప్రభుత్వం సవరణల పేరుతో ఒక్కొక్కటిగా కంపెనీల యాజమాన్యాలకు కాంట్రాక్టర్లకు దోచిపెట్టే విధంగా చీకటి ఒప్పందాలతోచట్టాలను మారుస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంటులో చట్టం తెచ్చి గెజిటు చేయడంతోనే మోదీ సర్కార్ కార్మికుల సంక్షేమం పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో బయటపడిందని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ ల చట్టాలకు మంగళం పాడుతూ కార్మిక భవిష్య నిధిని పక్కదారి పట్టిస్తున్న దోపిడి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టే విధంగా కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏఐటియూసీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీను ,నరసింహ దర్గ స్వామి షాబాజ్, కలవతమ్మ ,లక్ష్మి, పార్వతమ్మ, భాగ్యమ్మ, మల్లమ్మ, స్వాతి ,అనిత తదితరులు పాల్గొన్నారు.


గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా నిరసన వ్యక్తం చేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### టిడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు రామ్‌రెడ్డి

**కొల్లాపూర్, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తానని టిడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర హెల్త్ కమిటి సభ్యులు రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం కొల్లాపూర్, పెంట్లవెల్లి, చిన్నంబావి, వీపనగండ్ల మండల కేంద్రాల్లో విలేఖరుల సమావేశానికి టిడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర హెల్త్ కమిటి మెంబర్ బి.రామ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నంబావి మండల కేంద్రంలో జర్నలిస్టులు పలు సమస్యలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పత్రికా సోదరులు మాట్లాడుతూ, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా చర్చించుకుని రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ రామ్‌రెడ్డికి అందజేశారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి టిడబ్ల్యుజె ఐజెయు సంఘం ద్వారా, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరాట్ హలీ దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే హైదరాబాద్‌లో జర్నలిస్టుల సమస్యలపై నిర్వహిస్తున్న సమావేశానికి అందరు హాజరు కావాలని ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, మీడియా అకాడమి ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, టిడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర అధ్యక్షుడు విరాత్ అలీలు హాజరవుతారని, అక్రిడేషన్ కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టు మీటింగ్‌కు హాజరు కావాలని ఆయనకోరారు. కార్యక్ర మంలో నియోజకవర్గ వివిధ మండలాల పత్రికా సోదరులు పాల్గొన్నారు.


సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాన్ని సమర్పిస్తున్న జర్నలిస్టులు

## జీతాల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన కార్మికులు

### సమ్మెతో స్పందించిన అధికారులకు అభినందనలు : సిఐటియే

**మహ్మదాబాద్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గతనెలల తరబడి జీతాలు రానందు వలన గత నాలుగు రోజుల నుండి పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరిగిన సమ్మె ఫలితంగా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి స్పందించి మహ్మదాబాద్ గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలను 9 నెలలవి విడుదల చేసినందుకు సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కమిటి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. గత 12 నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు పెండింగ్ ఉండడంతో సమ్మె చేయడం వల్ల అధికారులు ప్రజా ప్రతినిధులు దిగివచ్చి వారి సమస్యను పరిష్కరించడం జీతాలు విడుదల చేయడంపట్ల సమ్మెకు సహకరించిన పార్టీలకు, ప్రజా సంఘాలకు, విలేఖరులకు, అధికారులకు, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్‌యూనియన్ సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కమిటి కార్మికులు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.


సమ్మె చేస్తున్న కార్మికులు

## మిలాద్ ఉన్ నబీ ర్యాలీ శాంతియుతంగా జరుపుకోవాలి

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** నేడు జరిగే మిలాద్ ఉన్‌నబి ర్యాలీ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మిలాద్ ఉన్ నబి పండగ ర్యాలీని జిల్లా పరిధిలో శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. ముస్లిం కమిటీ సభ్యులు మిలాద్ ఉన్ నబి ర్యాలీని శాంతియుతంగా, సామరస్యంగా నిర్వహించుకోవాలని అందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం, పోలీస్ పికెట్స్ ఏర్పాటు, ప్రధాన చౌరస్తాలలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందరూ శాంతియుతంగా కులమతాలకతీతంగా పండగర్యాలీని నిర్వహించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లలో అనుచిత పోస్టులుపెట్టరాదని, ఇతర మతస్తులను కించపరిచేవిధంగా పోస్టులు పెడితే వారిపైచట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియాపై, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇతరులకు ఇబ్బందికలిగే విధంగాపోస్టులు చేస్తే వారి పై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్ : కేసు నమోదు

**బిజినపల్లి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఖిల్లాఘనపురం మండలం మామిడిమాడ గ్రామం నుండి టిఎస్ 32 టి1820 నంబర్ గల ట్రాక్టర్ మంగనూరు గ్రామానికి అక్రమ ఇసుక లోడుతో రాగా పోలీసులు మంగళవారం రాత్రిఅదుపులోకి తీసుకునికేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సంఘటనలో ట్రాక్టర్ ఓనర్ గోపాల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## మహిళా సమాఖ్యలో సర్వసభ్య సమావేశం

**మాగనూరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** మహిళా సమాఖ్యలో 15వ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ, ఎపిజివిబి బ్యాంక్ మేనేజర్, ఐడిడిపిఎం రామ్‌నాయక్‌లు హాజరయ్యారు. అన్ని గ్రామసంఘాల అధ్యక్షురాళ్ల సమక్షంలో కొత్త కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మండల మహిళా సమైక్య నూతన కమిటి ప్రతినిధులు తిరుపతమ్మ, అశ్విని, మహిళా సంఘం అధ్యక్షురాలుగా మల్లమ్మ, గులాబీ మహిళా సంఘం నేరేడుగాం సెకండ్ కార్యదర్శిగా వెంకటమ్మ, స్నేహ మహిళా సంఘం మాగనూర్ రెండో గ్రామ సంఘం నుండి కోశాధికారి లక్ష్మిశంకర్, లింగ మహిళాసంఘం వర్కర్‌గ్రామ ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకోబడ్డారు.

## మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

**మాగనూరు, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు ఈ నెల 21వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరులో 14 సంవత్సరాలలోపు బాల బాలికలకు, 17 సంవత్సరాలలోపు బాల బాలికలకు కబడ్డి, ఖోఖో, వాలీబాల్ పోటీలు, మండలస్థాయి ఎంపికలు, అథ్లెటిక్8 సంవత్సరాల లోపు బాల బాలికలకు 10 సంవత్సరాలలోపు బాల బాలికలకు, 14 సంవత్సరాలలోపు, 17 సంవత్సరాలలోపు బాల బాలికలకు100 మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్ డిస్కస్ త్రో, షాట్‌పుట్, ఈవెంట్స్ నిర్వహించబడును. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు, క్రీడా పోటీలకు తీసుకెళ్తారు. ఈ టోర్నమెంట్‌కు వచ్చే విద్యార్థులు తప్పకుండా పాఠశాల బోనఫైడ్, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకుని రావాలని నిర్వాహకులు రాజేశ్‌శర్మ ఫిజికల్ డైరెక్టర్ రేణుక, పిడి శ్రీవాణి, పిడి మధుసూదన్, పిడి సెల్ 9010096659లను సంప్రదించాలని కోరారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ



**మాగనూరు, సెప్టెంబరు18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఓబులాపూర్ గ్రామ పంచాయతీలో ఎంపిడిఓ గ్రామ పంచాయతీ, అంగన్‌వాడి కేంద్రాన్ని, నర్సరీ పార్కు, పాఠశాలను విజిట్ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరు కూడా స్వచ్ఛత హిసేవా కార్యక్రమం చేపట్టి మొక్కలు నాటాలని గ్రామంలో ఎలాంటిమురికి కాలువలు కనిపించకుండాస్వచ్ఛత పాటించాలని, పరిశుభ్రంగా గ్రామం ఉంచాలని గ్రామ ప్రజలకు తెలిపారు.

## కారుకొండ పాఠశాలలో స్వచ్ఛత హి సేవ




**బిజినపల్లి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** కారుకొండ పాఠశాలలో స్వచ్ఛత హి సేవ 2024 ర్యాలీ, పారిశుద్ధ్య అవగాహన, మానవహార కార్యక్రమం కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. స్వచ్ఛతపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవడం వల్ల అందరం ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ మహేశ్వర్‌సింగ్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు ఇంద్రాణి, చైతన్య, భాగ్యలక్ష్మి, లావణ్య, భారతి, మేఘన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు మార్గాన్ని మెరుగుపర్చాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** చారకొండ మండలం జేపల్లి గ్రామ పంచాయతీలోని నెమలిగుట్ట తండాకు ఇరువైపుల రోడ్డుకు మరమ్మత్తులు చేయించి రవాణా మార్గాన్ని మెరుగుపర్చాలని గ్రామస్తులు బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెమలిగుట్టతాండ నుంచి దొంగలగట్టుతాండ వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగాయన్నారు. దీంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుందని వారు వినతిలో వాపోయారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే రోడ్డు మార్గాన్ని మెరుగుపరిచి రవాణా సౌకర్యాన్ని కల్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పవన్‌నాయక్, కిషన్‌నాయక్, రాజు, గోపాల్ తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు సన్మానం

**వెల్దండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** ఇటీవల వెల్దండ మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కార్తీక్‌కుమార్‌ను మాజీ ఎంపీటీసీ హన్మంతునాయక్, కాదూరాంలు శాలువాలతో సన్మానించారు. తహసీల్దార్‌ను సన్మానించిన వారిలో రామస్వామి, లక్ష్మిపతి తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ద్వారా భోజనం సరఫరా చేస్తుండగా, విద్యార్థులకు మంచి కూరగాయలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన అధ్యాపకురాలు సయ్యబా సుల్తానాను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బందితో ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు



పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్



పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విఆర్ ఓలకు ఇది వరకే గ్రామాలు కేటాయించడం జరిగిందని, కేటాయించిన గ్రామాల వారిగా విఆర్ఓలు గ్రామాలకు వెళ్లి వివిధ అంశాలపై నివేదిక సమర్పించేలా చూడాలని తహసిల్దార్‌ను ఆదేశించారు.

## బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో లక్ష్యాలు సాధించాలి : జిల్లా కలెక్టర్ సంతోష్

మొదటి పేజీ తరువాయి భాగం..

ఆమోదం తెలిపి అందుకు సంబంధించిన పోస్టర్ ను బ్యాంకర్లతో కలిసి ఆవిష్కరించారు. మహిళా శక్తి క్రింద 20 మందికి మీ-సేవ కేంద్రాలుగా మర్చాడానికి డిఆర్డిఏ గారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డిఓ , ఇన్చార్జ్ అడి నల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) నర్సింగ రావు, ఎల్ డిఎం అయ్యపురెడ్డి, నబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, ఆర్బిఐ ఎల్డిఓ పృథ్వి ఫాల్గొనీ, సి.ఎస్.సి ప్రాజెక్ట్ మేనేజర్ హరి కృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, హార్టికల్చర్ అధికారి అక్బర్ భాషా, చేనేత సహాయ సంచాలకులు గోవిందయ్యా, డి.ఈ.ఓ రవీందర్, డి.ఐ.ఈ.ఓ హృదయ రాజు, మత్స్య శాఖ అధికారి షకీలా భాను, వివిధ శాఖల సంబంధిత అధికారులు, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల వంట సామాగ్రి వితరణ

**కల్వకుర్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వంట సామాగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో వంట సామాగ్రి వితరణ చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండీ.సలీమ్, రాంప్రసాద్, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.



పూర్వ విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

## సూర్యబాలగౌడ్‌కు నివాళులర్పించిన మంత్రి జూపల్లి



**కొల్లాపూర్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మాజీ ఎంపిపి సూర్యప్రతాప్ గౌడ్ సోదరుడు సూర్యబాలగౌడ్ బుధవారం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో సూర్యబాలగౌడ్ భౌతిక కాయానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కన్నీటి పర్యంతమైన మాజీ ఎంపిపి ప్రతాప్‌గౌడ్‌ను మంత్రి జూపల్లి ఓదార్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘిస్తే గుర్తింపును రద్దు చేస్తాం: డిఇఓ గోవిందరాజులు

మొదటి పేజీ తరువాయి భాగం..

తల్లిదండ్రులతో ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. భద్రతా, ఆరోగ్య పరిశుభ్రతా కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు, ఇంటర్నెట్‌కు బానిసలు కాకుండా అవగాహన కల్పించాలన్నారు. నియమ నిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు విద్యార్థులు చెల్లించిన ఫీజుల నుంచి 15% పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయాలని, పాఠశాల ప్రహరీగోడను నిర్మించాలని యాజమాన్యానికి డీఈఓ ఆదేశించారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గల శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పరిష్కరించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ప్రణయ్ తదితరులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు చేపట్టకపోగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో 1851 పాఠశాలలు మూతపడడం విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనిబాలికల ఉన్నత పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం చేత విద్యార్థినిలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బుధవారం రోజు విద్యా రంగ సమస్యలు పరిష్కరించే కార్యక్రమంలోభాగంగా ఆత్మకూర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను పిడిఎఫ్ బృందం సందర్శించింది పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయకపోవడం మంచినీటి సమస్య తీవ్రంగా ఉండడం పట్ల ఆయన ఆవేదన వెలిబుచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వం అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి చార్జీలు ఎంత మాత్రం సరిపోవడంలేదని నాణ్యమైన భోజనం అందించేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టినటువంటి మన ఊరు మనబడిలో భాగంగా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని తక్షణమే నిర్మాణాలు పూర్తిచేసి అదనపు తరగతి గదులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ నాయకులు శరత్, చింటూ తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**దేవరకద్ర, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గుడిబండలో బుదవారం మృతురాలి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్‌రెడ్డి ఆర్థికసహాయం అంజేశారు. గ్రామానికి చెందిన గొల్ల రాములమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్‌రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థికసహాయాన్ని అంజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తా

### -టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ అధికారిగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తానని టాస్క్(తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ఛీఫ్ ఆపరేటింగ్ అధికారిగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్)గా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం హైదరాబాద్ టాస్క్ కార్యాలయంలో టాస్క్ సీఈఓ శ్రీకాంత్‌సిన్హా చేతుల మీదుగా నియామక పత్రాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా మీద నమ్మకంతో అప్పగించిన టాస్క్ సీఓఓగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంతానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి నా వంతుగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలకల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు ఉన్నారు.




టాస్క్ సీఈఓ శ్రీకాంత్‌సిన్హా చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

# పార్కులో కరువైన పర్యవేక్షణ

- ◆ ప్రజలు వచ్చే పార్కులో లైట్లు లేవు.. ఎవరు రానీచోట ఐదు లైట్లు !
- ◆ ఇది మున్సిపల్ అధికారుల తీరు అంటున్న స్మృతి వనం వాకర్స్

**గద్వాల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం నడిబొడ్డున రాజీవ్ మార్గ్‌లో 20 వ వార్డులో ఉన్నటువంటి స్మృతి వనంలో వందలాది మంది ప్రజలు, సీనియర్ సిటిజన్ లు, మహిళలు, చిన్నారులు ఈ పార్కుకు వస్తుంటారు. ఈ పార్కులో గడ్డి తిక్క, తిక్క చెట్లు మొలిచి ఉండటంతో పాములు సంచరిస్తున్నాయి. దీంతో వాకర్స్ భయాందోళన చెందుతున్నారు. ఇక్కడ లైట్లు వేయాలని గత ఆరు నెలల నుండి వాకర్స్ అధికారులకు అడుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని వాకర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదికూడా చిన్న పార్కు అందులో 5 లైట్లు పెట్టారు. స్మృతి వనంకు వాకర్స్, సీనియర్ సిటిజన్ ఫోరం న భ్యులు, మహిళలు, విద్యావంతులు, మేధావులు, పట్టణ ప్రముఖులు చర్చించుకుంటున్నారు. ఈ పార్కులో లైట్‌లు వేయమని, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జడ్పిచైర్మన్, మున్సిపల్ కమిషనర్ ఇంజనీర్, వార్డు కౌన్సిలర్‌లకు ఇంత మందికి చెప్పిన మున్సి పల్ అధికారులు ఎందుకు ఇక్కడ లైట్లు వేయడం లేదని మహిళలు ప్రశ్నిస్తున్నారు. 20వ వార్డులో ఇది చిన్నపార్కు, ఇక్కడ ఎవరు కూడావాకింగ్ రారు. చిన్నారులు రారు. స్మృతి వనంలో అమరవీరుల స్థూపం ఉంది. వందలాది మందిప్రజలు, చిన్నారులు వస్తుంటారు. మున్సిపల్ అధికారులు ఎందుకు లైట్లు వేయడం లేదని వాకర్స్ ప్రశ్నిస్తున్నారు. చిన్నారులు ఎక్కువగా వచ్చే పార్కుకు లైట్లు వేయడం లేదని వాకర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా సిసి రోడ్లు కూడా అవసరం ఉన్నాచోట వేయకుండా, అవసరం లేని చోట వేశారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. 19వ వార్డులో సిసి రోడ్స్ అవసరం లేకున్న మా ఇండ్లలోకి వర్షపు నీరు ఎత్తులో వేసి మా ఇండ్లలోకి వర్షపునీరు వస్తుందని వార్డు ప్రజలు ఆవేదనవ్యక్తం చేశారు. విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు వివరణ కోరగా త్వరలో స్మృతి వనంలో లైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు.



చిన్న పార్కులో వృథాగా ఐదు లైట్లు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులు ముందడుగు వేయాలి

■సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

**కల్వకుర్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులు చైతన్య వంతులై రాజకీయంగా ముందడుగు వేయాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. పట్టణంలో బుధవారం మేస్త్రీల సంఘం భవన్‌లో నిర్వహించిన జిల్లా సగర సంఘం సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని వివిధ గ్రామాలు, మండలాల నుంచి హాజరైన సగర కుల నాయకులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సగరులు అత్యధిక జనాభా కలిగిన సంస్థల ఎన్నికల్లో అత్యధిక పంచాయతీలు, ఎంపీటీసీలు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా ముందడుగు వేసేందుకు సగరులంతా చైతన్యవంతులై ఏకతాటిపై ముందుకు నడవాలని సూచించారు. అధికార పార్టీతో పాటు అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు మెజార్టీ స్థానాల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సగరులను విస్మరించే ఏ పార్టీ అయిన ఓడించడానికి సగరులు ఏకమవుతారని తెలిపారు. అక్టోబర్ 6వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా సగర సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జిల్లా నూతన కమిటీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రచార కమిటీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రచార కమిటీని నియమించారు. కార్యక్రమంలో సగర సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

## మండలానికి మార్కెట్ డైరెక్టర్‌లుగా ఇద్దరికీ అవకాశం

**ఉప్పునుంతల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌కమిటి పాలక మండలిలో ఉప్పునుంతల మండలానికి ఇద్దరికీ చోటు దక్కింది. పార్టీ సీనియర్ నాయకులు మండల రైతు కిసాన్ మేళా అధ్యక్షులు కొరటికల్ గ్రామవాసి గోపిరెడ్డి రమేష్‌రెడ్డికి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, దేవదారికుంట తండాకు చెందిన రత్లావత్ కృష్ణకు చోటు దక్కింది. అదేవిధంగా సదగోడు మాజీ సర్పంచ్ మల్లారెడ్డికి మార్కెట్ డైరెక్టర్‌గా చోటు దక్కింది. దీంతో మండలానికి డైరెక్టర్లుగా నియమించేందుకు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

### ఓటర్ లిస్ట్ డ్రాఫ్ట్‌పై రాజకీయ పార్టీల సమావేశం

**వెల్దండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** మండల పరిషత్ ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ డ్రాఫ్ట్‌పై సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి తెలిపారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నామని, సమావేశానికి సకాలంలో అందరు హాజరు కావాలన్నారు.

### పౌష్టికాహార వారోత్సవాలు



**వెల్దండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసీడీఎస్ వెల్దండ సెక్టార్ ఆధ్వర్యంలో మంగళవారం పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు శ్రీమతి, పద్మావతిలు పాల్గొన్నారు. హాజరైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు పౌష్టికాహారంపై తగు సలహాలు, సూచనలు అందించారు. 6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రసన్నం చేశారు. చిరు ధాన్యాలతో ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరు చిరు ధాన్యాల ఆహారపు అలవాట్లు చేసుకోవాలని సీడీపీఓ భాగ్యలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుమిత్ర, ఎఎన్ఎం జహంగీర్‌బీ, అంగన్‌వాడీ టీచర్లు మాసమ్మ, శివలీల, మేర్లిన్, అలివేలు, ఆశా కార్యకర్తలు సుజాత, గర్భిణీల తల్లులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి పరామర్శ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జెట్టిధర్మరాజు బుధవారం ఆయనను కలిసి పరామర్శించారు. తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జెట్టి. ధర్మరాజు చేరుకొని శ్వేత చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడి మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఫోరం నాయకులు తదితరులు ఉన్నారు.



### టైలర్ కుటుంబానికి నాయకుల పరామర్శ

**దేవరకద్ర, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** దేవరకద్రలో మృతి చెందిన ఎస్‌కె టైలర్ నిర్వాహకుడు శ్యామ్ కుటుంబ సభ్యులను బుధవారం స్థానిక నాయకుల పరామర్శించారు. గతకొన్ని రోజులుగా శ్యామ్ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి శ్యామ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, జెట్టి నరసింహారెడ్డి, కురువ శ్రీకాంత్ యాదవ్ తదితర నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మృతుని స్నేహితులు 1985,86 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కూడా శ్యాం కుటుంబం పరామర్శించి మృతుని అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో శివశంకర్, కల్వ నరేష్, ఈశ్వర్, అశోక్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, వెల్డింగ్ షాప్, శ్రీను, సక్కరి ఆంజనేయులు, రఘు, హనీఫ్, జ్ఞానేశ్వర్, శ్రీనివాసులు, రామలక్ష్మమ్మ, ముక్తదీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** మండలంలోని లాల్‌కోట గ్రామంలో శ్రీ ఆంజనేయ ఈశ్వర వెంకటేశ్వర దేవతమూర్తుల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ఆలయానికి చేరుకోగానే పార్టీ నాయకులు, ఆలయ భజన మండలి కమిటి సభ్యులు శాలువా, పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామి, ఈశ్వర ఆలయంలో శివలింగాన్ని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులకు గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు శివాలయంలో రుద్రాభిషేకం, పూజలు నిర్వహించారు. రాత్రికి నందికోళ్ల సేవ, శ్రీఆంజనేయస్వామి రథోత్స వం, శివాలయంలోఅగ్నిగుండం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రికి అఖండ భజనలు, చుట్టు పక్కల గ్రామాల నుంచి బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చారు.




దేవతామూర్తులను దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## బాధిత కుటుంబానికి ఎస్బీఐ లైఫ్ ఆసరా

### రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ అందజేసిన టెరిటరీ మేనేజర్ ఖలీల్

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు18 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన ఎండి కలిముద్దిన్ ఇటీవలే గుండెపోటుతో చనిపోయూరు. రెండేళ్ల కిందట అతను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్‌లో 50 వేల ప్రీమియంతో స్మార్ట్ స్కాలర్ పాలసీ తీసుకోవడంతో బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం ఐదు లక్షల భీమా డబ్బులు వారి ఖాతాలో జమయ్యాయి. ఈ సందర్భంగా టెరిటరీ మేనేజర్ ఖలీల్ మాట్లాడుతూ ఈ పాలసీ 20 ఏళ్లపాటు కొనసాగుతుందని మిగిలిన ప్రీమియంలు కుటుంబ సభ్యులు కట్టనవసరం లేదని, తదనంతరం మెచురిటీ కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. చిన్నారుల భవిష్యత్తు కోసం రూపొందించిన ఈ పాలసీ ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. బాధిత కుటుంబ సభ్యులు ఎస్‌బిఐ లైఫ్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.



రూ. 5 లక్షల బాండ్ అందజేస్తున్న టెరిటరీ మేనేజర్ ఖలీల్

## వరద బాధితులకు రూ.50 వేల విరాళం

**గద్వాల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ సహాయ కార్యక్రమాలకు అండగా నిలుస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ కింద మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ కె రవీంద్ర రూ.50 వేల రూపాయలను విరాళంగా జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్‌కు తన ఛాంబర్ లో కలిసి చెక్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వరద బాధితులకు విరాళం అందించడం గొప్ప మానవతా వాదం అని అందుకు కృషి చేసిన రవీంద్ర ని అభినందించారు. ఇందులో తమ స్కూల్ విద్యార్థులను కూడా పాల్గొనేలా చేయడం అభినందనీయమని అన్నారు. న్యూస్ గ్రూప్స్‌లో వచ్చే అందమైన పదాలను ప్రతిరోజు ఆయన చూస్తున్నట్లు అలాగే ఉదయాన్నే ఈ విధంగా మంచి మాటలు చదవటం వల్ల రోజు మొత్తం మంచి ఆలోచనలతో రోజువారి కార్యక్రమాలు ప్రారంభించడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్, జిల్లా సమన్వయ అధికారి హంపయ్య, ఉపాధ్యాయులు సమరసింహారెడ్డి, శేక్షావలి, జ్ఞానాదిత్య పాల్గొన్నారు.



## ప్రజల సౌకర్యార్థం కోసమే మహిళా సమాఖ్య భవన వరండ బాగాన్ని కూల్చివేత

### 2వ వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ

**పెబ్బేరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గల 2వ వార్డ్ ప్రజలు ఎన్నో యేండ్లుగా ప్రధాన బాట సమస్య ఇబ్బందులకు గురవుతు పలుమార్లు మా దృష్టికి తీసుకోని వచ్చారు. ఈ విషయంపై అధికారులు ఎవ్వరు కూడా స్పందించడం లేదని, ప్రక్క వార్డ్ పరిధిలో విద్యాసంస్థలు ఉన్నందున విద్యార్థులకు సౌలభ్యంతో పాటు వారంతం జరిగే సంతకు వెళ్ళడానికి అంతరాయముగ ఎన్నో యేండ్లుగా ఉపయోగించకపోవడంతో పిచ్చి చెట్లు పెరిగి, అసాంఘిక కార్యకలాపాలకు నెలపైన నిరూపయోగ్యంగ వున్న మహిళా సమాఖ్య భవనం వరండ బాగాన్ని మాత్రమే కూల్చివేశామని అక్కడ వున్న వార్డ్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, కొంత మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా సంఘాల నాయకురాలు పని కట్టుకొని రాద్ధాంతరం చేస్తున్నారు. ఈ విషయంలో కొంత మంది బిఆర్ఎస్ నాయకుల మాటలు విని నిజ, నిజాలు తెలుసుకోకుండా రాష్ట్ర ప్రణాళిక సంఘము వైస్ చైర్మన్ చిన్నారెడ్డి జోక్యము చేసుకోవడం బాధాకర విషయం అన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న కౌన్సిలర్ మంద అక్కమ్మ